GCG1-1-TE

# శిష్యులనుగా చేయుడి: యేసు ప్రతీ క్రైస్తవునికిచ్చిన పిలుపు- కార్యక్రమం 1.

అనౌన్సర్: దీనిలోని ముఖ్యమైన అంశం ఏమిటి?

యేసు క్రీస్తు అమెరికా, కెనడా, మధ్య అమెరికా, దక్షిణ అమెరికా, యూరపు, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా, ఆసియా, ఫిలిప్పియన్సు, ఆస్ట్రేలియాలోని క్రైస్తవులు ముఖ్యంగా ఏంచెయ్యాలని కోరుతున్నాడు?

నాకు శిష్యులనుగా చేయుడని యేసు చెప్పెను. శిష్యులనగా ఎవరు? శిష్యులను ఎలా చెయ్యాలి?

దీనికి జవాబు చెప్పే అతిథి రబ్బీ గల్లాటి, మూడు వేల రెండొందల సభ్యులున్న చర్చికి పాస్టరు - నాలుగు ఉదయారాధనల సంఘం. ఈయన ఏడాదికి ఎనిమిది మందిని శిష్యులనుగా చేస్తున్నాడు. వారు వెళ్లి పలువురిని శిష్యులనుగా చేస్తున్నారు.

మీరు ఎన్నడూ ఎవర్నీ శిష్యులనుగా చేయకపోతే ఇప్పుడు చేయడం సాధ్యమేనా? తెలుసుకోవలసిన ఆచరణాత్మక అంశాలేమిటి?

ఈ అంశాలను నేటి జాస్ ఆంకేర్ బర్గ్ షో కార్యక్రమాన్ని తెలుసుకుంటారు.

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మా ప్రోగ్రాంకు ఆహ్వానిస్తున్నాం. నేడొక చక్కని అంశాన్ని చర్చించబోతున్నాము. ముఖ్యంగా విదేశాల్లో, యూరపు, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా దేశాలలోంచి ఈ కార్యక్రమాన్ని చూస్తున్న ప్రేక్షకులను ఆహ్వానిస్తున్నాము. ఇటీవల తెహ్రాను, ఇరానులో నుండి కొందరు ప్రేక్షకులు నాతోటి మాట్లాడారు. హాంగ్ కాంగ్, సింగపూరు, ఇండియా నుండి కూడా మాట్లాడారు. ఇంగ్లాండు నుండి స్కాట్ లాండు నుండి, ఫ్రాన్సు, జర్మనీ, స్విట్జర్లాండు నుండి కూడా పలువురు మాతోటి మాట్లాడారు. ఆతర్వాత ఆఫ్రికా, దక్షిణ అమెరికా ప్రజలు మాట్లాడారు. నేను చెబుతున్నాను, ప్రజలారా, మీతో మాట్లాడేందుకు దేవుడీ వేదిక నిచ్చినందుకు సంతోషిస్తున్నాము.

ఈనాటి ప్రసంగాంశంగా మేము ఎంపిక చేసిన విషయం. ఈ ప్రోగ్రాంను, నేడు చూస్తున్న రెండు వందల దేశాలలో ఉన్న ప్రజలందరికి కూడా వర్తిస్తుంది. యేసు క్రీస్తు ఇచిన ఈ ముఖ్యమైన ఆజ్ఞ ప్రతీ సంఘానికీ, ప్రతీ క్రైస్తవునికీ వ్యక్తిగతంగా వర్తిస్తుంది. దీని పేరు యేసు ఇచ్చిన ప్రధాన ఆజ్ఞ. ఈ రోజు దీన్ని వివరించేందుకు దేశంలోని ముఖ్య

బైబిలు ప్రసంగీకులలో ఒకరైన రబ్బీ గల్లటీ వచ్చారు. ఈయన దేవుని వాక్యం ఆధారంగా ఈ రోజంతా ఈ అంశాన్ని బోధించబోతున్నారు. ఇది మీకు ప్రోత్సాహానిస్తుంది. మిమ్మల్ని పైకి లేపుతుంది.
యేసు క్రీస్తు ఇచ్చిన ప్రధాన ఆజ్ఞలలోని వాగ్దానాలు మీకు తెలిసి ఉండక పోవచ్చు. దీనిలో దాగి ఉన్న అనేక అంశాలు మీకు గొప్ప ఆశ్చర్యానందాలను కలిగించగలవని నమ్ముతున్నాను. కనుక ఈయనను ఆహ్వానించాను. రబ్బీ, యేసు ఇచ్చిన ఈ ప్రధాన ఆజ్ఞ, ఆయన తన సేవా జీవితంలో పలికిన ఒక అద్భుతమైన మాటలో ప్రారంభమౌతుంది. అదేమిటి?

డా. రోబ్బి గల్లాటే: ఊ, మత్తయి 28: 16-20 లో ఈ మహా ఆజ్ఞ ఉన్నది. అనేకమంది ప్రజలు దీన్ని మంచి ఆజ్ఞగానో, సరియైన ఆజ్ఞగానో లేక చాలా చక్కని ప్రత్యామ్న్యాయంగానో లేక చాలా చక్కని సూచనగానో తలంచి ఉండవచ్చు. ఎందుకిలా చెబుతున్నానంటే, జాస్, మనలో పలువురు ప్రజలు, వారు విశ్వాసులుగా ఉన్నప్పటికీ ఈ మహా ఆజ్ఞను పాటించడంలేదు. నేను ఏడున్నర సంవత్సరాల క్రితం అవిశ్వాసిని. మాదక ద్రవ్యాల్ని సేవించాను. మద్యపానం చేసాను. రోజు బారుకు వెళ్తుండేవాన్ని ఎవరైనా నా వద్దకు వచ్చి నీవు అవిశ్వాసిగా మారి యేసు ఇచ్చిన మహా ఆజ్ఞను పాటించాలని సలహా ఇచ్చినట్లైతే, నేను, "అదంతా నేను చూసుకుంటానులే, పొమ్మనేవాడ్ని". ఐతే దీనికి మరోవైపున చూస్తే, విశ్వాసివైన నీవు దేవుని ఆశీర్వాదాలను అందుకునేలా, మనం ఆయన ఆజ్ఞలను పాటించేందుకు ఆయన మనకు కొన్ని వాగ్దానాలనిచ్చాడు.- మన జీవితాల్ని సుసంపన్నం చేయడానికి. దీని తర్వాత కొన్ని కార్యక్రమాలలో ఈ అంశాన్ని గురించి, క్రీస్తు మహా ఆజ్ఞను గురించి బోధిస్తాను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఊ. ముఖ్యంగా మీరు చాల ఎత్తున్నారు 6'6". మీ ప్రక్కన నిల్చుంటే నేను చాలా పొట్టిగా కనబడతాను. గతంలో నేను మీ డ్రైవరు లైసెన్సు చూసాను. దాన్ని చూసి భయపడిపోయాను వీధుల్లో మీ కెదురు పడటం నాకు ప్రమాధకరం. యేసు క్రీస్తు మీ జీవితాన్ని మార్చేశాడు మీ రూపం కూడా మారిపోయింది. ఔనా?
ముఖ్యముగా మీరు చెప్పినది నిజమే. ఈ కార్యక్రమాన్ని చూస్తూ యేసు క్రీస్తు ప్రజలందరికి ఇచ్చిన మహా ఆజ్ఞను గురించిన వివరాలను వింటున్న ప్రజలకు చెబుతున్నాను. నీవు క్రైస్తవేత్తరుడవైతే, క్రీస్తును విశ్వసించకపోతే, ఈ మహా ఆజ్ఞను విని, నేను క్రైస్తవునిగా మారితే ఆఫ్రికా లాంటి దేశాలకు వెళ్ళాల్సి వస్తుందేమో నంటావు. మీరు గ్రహించవలసిన మొదటి సంగతి యేసుక్రీస్తు దేవుడు. ఆయన ఎవరు, నీవు ఎవరని గ్రహించాలి. నీవొక పాపిని, నన్ను రక్షించేది ఆయనే. నీ కోసం తన ప్రాణాలనర్పించేందుకు వచ్చాడు. తన రక్షణను ఉచితంగా నీకు అందిస్తున్నాడు. సత్క్రియల అవసరం లేదు. ఇది ఉచితమైన వరం. ఆ ఉచిత వరాన్ని అంగీకరించిన వారితో, అలాంటి వారితో మేము మాట్లాడుతున్నాము. యేసు క్రీస్తు చేసిన పనిని,

ఆయన త్యాగాన్ని మేము పూర్తిగా గుర్తిస్తున్నాము. దానికి ప్రతిఫలానివ్వలేను గాని స్తుతులర్పిస్తున్నాము, అని కొందరంటున్నారు. అలాంటి ప్రజలకు మేము ఈ రోజు ఈ అంశాన్ని వివరిస్తున్నాము. యేసు ఏమని చెప్పాడు.

**డా. రోబ్బి గల్లాటే:** చూడండి. యేసు మనకు మహా ఆజ్ఞను ఇచ్చాడు. మత్తయి 28:18-20, పరలోక మందును భూమి మీదను నాకు సర్వాధికరము ఇవ్వబడి యున్నది. కనుక మీరు వెళ్లి సమస్తజనులను నాకు శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామంలో బాప్తీసమిచ్చుచూ నేను మీకు ఏయే సంగతులు ఆజ్ఞాపించితినో వాటన్నిటినీ గైకొనవలెనని బోధించుడి. ఇదిగో, నేను యుగసమాప్తి వరకు మీతో ఉన్నాను. తర్వాత వచ్చే ఆరు కార్యక్రమాలలో నేను, క్రీస్తు మహా ఆజ్ఞ వివరముగా చెప్పబోతున్నాను. అనేకులు ఈ ఆజ్ఞను గురించి విని యున్నారు. ఐతే వారికి యేసు మహా ఆజ్ఞ అంటే ఏమిటో తెలియదు. ఆజ్ఞ ఇవ్వడానికి ముందు సంగతుల్ని ఈరోజు చెబుతాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ప్రారంభించండి.

**డా. రోబ్బి గల్లాటే:** సరే, ఇది చక్కని అంశం. ఎందుకంటే ఇక్కడ యేసు క్రీస్తు మహా ఆజ్ఞలో నాలుగు అంశాలను గమనిస్తున్నాం. యేసు సర్వాధికారమన్నాడు. సర్వాధికారము నాకు ఇవ్వబడినదన్నాడు. నేను చెప్పిన సంగతుల్ని ప్రజలకు బోధించండి. అన్నిదేశాలకు వెళ్ళండి. చివరగా నేను సదాకాలం మీతో ఉంటానని చెప్పి ముగిస్తున్నాడు. యేసు క్రీస్తు మహా ఆజ్ఞ గురించి చర్చించక ముందు. యేసు క్రీస్తు ప్రభువును గురించి రెండు ముఖ్యంశాల్ని మనం తెలుసుకోవాలి. మొదటి అంశం ఇది. యేసు క్రీస్తు తన మరణం, సమాధి, పునరుత్థానాల ద్వారా, శత్రుపైన సాతానును జయించి ఓడించగలిగాడు.

రోమా 5:10, "ఏలయనగా శత్రువులమై యుండగా, ఆయన కుమారుని మరణము ద్వారా మనము దేవునితో సమాధానపరచబడిన యెడల సమాధానపరచబడిన వారమై, ఆయన జీవించుటచేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము".

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఊ. ఈ వచనం యేమని చెబుతున్నదంటే, ఆదాము హవ్వలు పాపం చేసినప్పుడు మనం దేవుడిని ఎదిరించి ఆయనకు విరోధులముగా మరిపోయాము. దేవుని మార్గాన్ని వదిలేశాము. మనం విరోధులుగా ఉన్నప్పటికి కూడా, యేసు మనల్ని ప్రేమించి వచ్చి మన కోసం సిలువపై మరణించాడు.

**డా. రోబ్బి గల్లాటే:** ఔను, ఇక్కడ ముఖ్యాంశమేమిటంటే, రోమా 8:1-2, యేసు క్రీస్తు యొక్క మరణ, సమాధి, పునరుత్థానాలను బట్టి ఈ విధంగా చెబుతున్నది. "కాబట్టి యిప్పుడు క్రీస్తు యేసు నందున్న వారికి ఏ శిక్షా విధియూ లేదు" ఎందుకు? క్రీస్తు నందు జీవాత్మ యొక్క నియమం, పాప మరణాల నియమం నుండి మనల్ని విడిపించింది. కనుక ఇది మనకు ప్రోత్సాహకరం. విశ్వాసులంగా మనం ఈ అంశాన్ని తప్పక అర్థం చేసుకోవాలి. యేసు సేవా పరిచర్యను, ఆయన ఇచ్చిన మహా ఆజ్ఞను పరిశీలించక ముందు, ఆ సంఘటన నేపధ్యంలో జరిగిన సంగతుల్ని గ్రహించాలి. ఈ సందర్భంలో యేసు క్రీస్తుకు ఉన్న అధికారాన్ని గురించి చెప్పాలనుకుంటున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఔను

**డా. రోబ్బి గల్లాటే:** ఇక్కడ, వచనం ప్రారంభంలోనే ఒక ప్రత్యేక అంశం మనకు కనిపిస్తుంది. పరలోకంలోనూ, భూమిపైనా నాకు సర్వాదికారం ఇవ్వబడిందని యేసు చెబుతున్నాడు. కనుక పరలోకం సంగతి మాత్రం మాట్లాడుతాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : నిజమే రబ్బీ యేసు చెప్పిన ఆ మాట ఎంతో అద్భుతంగా ఉన్నది. పరలోకంలో - దాని వివరణ ఏమిటి?

**డా. రోబ్బి గల్లాటే:** ఊ. సర్వాధికారం ఇవ్వబడినదంటే, పరలోకంలోనూ, భూమిపైననూ యేసు క్రీస్తుకు ఆయన తలంచిన పని చేసే అధికారమున్నదని గ్రహించాలి. ఈ వచనం మనకు చెబుతున్న అంశం ఇది. పరలోకంలో యేసుకున్న అధికారాన్నే ఆయన ఇప్పుడు భూమిలో అనుభవిస్తున్నాడు. ముఖ్యంగా, ఆయన దేవుడని ఈ వాక్యం చెబుతున్నది. క్రీస్తు దైవత్వం దానిలో చూడగలం. ఎఫెస్సీ 1:20 దీనిని వివరిస్తున్నది. పౌలు చెప్పిన మాటను వినండి. "దేవుడు యేసును ఆయన ఆ బలాతిశయముచేత క్రీస్తును మృతులలోనుండి లేపి, సమస్తమైన ఆధిపత్యముకంటెను అధికారము కంటెను శక్తికంటెను ప్రభుత్వముకంటెను, ఈ యుగముమాత్రమే కాక రాబోవు యుగమందునూ పేరుపొందిన ప్రతి నామముకంటెను ఎంతో హెచ్చుగా పరలోకమందు ఆయనను తన కుడిపార్శ్వమున కూర్చుండబెట్టుకొని యున్నాడు". యేసు క్రీస్తుకు పరలోకమందునేకాక భూమియందునూ అధికారమున్నదని ఈ వాక్యం చెబుతున్నది. అనగా సృష్టి అంతటిమీద యేసు క్రీస్తు ప్రభువుకు అధికారమున్నది. మీరు ఈ సంగతిని గుర్తించారో లేదో కాని క్రొత్త నిబంధన పుస్తకాల రచయితలలో ఒకరైన మార్కు ఈ సంగతిని తన పుస్తక ప్రారంభంలోనే అనగా మార్కు సువార్త 1:13 లోనే తెలియజేశాడు. యేసు అధికారాన్ని తెలిపే కొన్ని వచనాలను చూపిస్తున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఊ. ఇది నిజంగా అద్భుతమైన అంశం.

డా. రోబ్బీ గల్లాటే:   మార్కు 1:13, యేసుకు జంతువులపై అధికారమున్నదని ప్రారంభంలోనే తెలుపబడింది.  ఈ వచనంలో, "యేసు సాతానుచే శోదింపబడుచు అరణ్యములో నలువది దినములు అడవి మృగములతోకూడా  నుండెను". ఐతే, అరణ్యంలో మనిషి 40 రోజులు జంతువులతో కలిసి ఉన్నాడంటే అది మంచి పని కాదు. మీకు దీని సంగతి తెలుసు, అరణ్యంలో పులులు, సింహాలు, ఎలుగులు వాటితో ఉండటం మంచిది కాదు.

గ్రీకు బైబిలులో వాటితో కలిసి ఉన్నాడని వ్రాసుంది. జంతువులతో కలిసి ఉన్నాడు. జంతువులతో కలిసి సహజీవనం చేస్తున్నాడన్న మాట.

ఆయనకు జంతువులపైన అధికారముండటమే కాక దేవదూతల పైన కూడా అధికారమున్నది. పదమూడవ వచనం ఏమి చెబుతున్నదో వినండి. దేవదూత లాయనకు పరిచర్య చేయుచుండిరి. హెబ్రీ 2:7 ద్వారా దేవదూతల కంటే మనిషి కొంచం తక్కువ వాడని గ్రహిస్తున్నాం. దేవదూతలు యేసుతో ఉండటమేకాదు, ఆయనకు పరిచర్య చేస్తున్నారు. యేసుకు దేవదూతలపై అధికారమున్నదని తెలియజేస్తున్నారు.

యేసుకు అధికారమున్నదని బోధించే మరికొన్ని అంశాలు. యేసు కపెర్నహూములో ఒక యింట బోధించుచున్నప్పుడు జరిగిన సంఘటనను ఇప్పుడు వివరిస్తున్నాను. "పక్షవాయువు రోగితో నీ పాపములు క్షమించబడినవని చెప్పుట సులభమా? లేచి నడువుమని చెప్పుట సులభమా? పాపాల్ని క్షమించే అధికారం నాకున్నదని నిరూపించేందుకు ఇతన్ని బాగుచేస్తున్నానన్నాడు". యేసుకు పాపాల్ని క్షమించే అధికారం కూడా ఉన్నది. మొత్తానికి నేనే దేవుడనని చెబుతున్నాడు.

అంతటితో ఆగలేదు. యేసుకు దయ్యాలపైన అధికారమున్నది- మార్కు 1:34. "యేసు నానావిధ రోగాలచేత పీడింపబడుతున్న అనేకుల్ని స్వస్థపరచి దయ్యాల్ని వెళ్ళగొట్టెను. అవి తనను ఎరిగియుండినందున ఆయన ఆ దయ్యములను మాట్లాడనియ్యలేదు".

సబ్బాతుపైన ఆయనకు అధికారమున్నది. ఆయన సబ్బాతుదినాన ఒక రోగిని బాగుచేసి, శిష్యులతోనూ, పరిసయ్యులతోనూ, ఇదిగో వినండి సబ్బాతు మనుషులకొరకు నియమింపబడింది. నేను సబ్బాతుకు ప్రభువునన్నాడు.

ఆయన ప్రజలకు అధికార మివ్వగలడు. మార్కు సువార్త మూడవ అధ్యాయములో, యేసు తన శిష్యులను పిలిచి బోధించుటకు, దయ్యములను వెల్లగొట్టుటకు వారిని పంపెను.

దోనెలో ఏంజరిగిందో చూడండి. సృష్టిపై యేసుకు అధికారమున్నది. దానిపైన అలలు విరుచుకు పడుతున్నాయి. తుఫాను రేగుతున్నది, వర్షం కురుస్తున్నది, యేసు క్రీస్తు నిద్ర లేచి, నిశబ్దమై ఊరకుండుమని

సముద్రంతో చెప్పాడు. శిష్యులు విభ్రాంతి చెంది, సముద్రమును, గాలియు ఈయనకు లోబడుచున్నవని ఒకరితో ఒకరు చెప్పుకున్నారు.

మార్కు మనకు చూపిస్తున్న అంశాన్ని తెలిపేందుకు దీనిని చెప్పాను.  యేసు క్రీస్తుకు సృష్టిపై అధికారమున్నట్లైతే, యేసు క్రీస్తుకు లోకంపై అధికారమున్నట్లైతే, యేసు క్రీస్తుకు దెయ్యాలపై అధికారమున్నట్లైతే, మనం యేసును ప్రాణంతో సమానంగా నమ్మాలికదా?

చూడండీ సహోదరుడు టిమ్ లెప్లెయుర్ నాకు ఒక చక్కని అంశాన్ని గురించి తెలిపాడు. యేసు క్రీస్తును విశ్వసించిన ప్రారంభదినాలలో టిమ్ లెప్లెయుర్ నన్ను ఎంతగానో ప్రోత్సహించాడు. అతడు, "రబ్బీ, దేవుని అధికారం నాటకంలో తెరలాంటిది. తప్పక ఉంటుంది కాని, మనం గమనించం". మొదట్నుంచి నాకు అదే జరుగుతుంది. నాజీవితంలో ఏం జరిగినా సరే, నేను ఎక్కడికి వెళ్ళినా నన్ను ఆయన ఎక్కడికి పంపించినా అధికారం మొత్తం ఆయనదేనిని దేవుడు నాకు తెలియజేస్తున్నాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : రబ్బీ, ఈ అంశాన్ని గురించి మన ప్రేక్షకులకు బోధించండి. ఇది వారికి ఎలా అన్వయించగలరు? ప్రజలు ఈ విషయంలో ఎలా స్పందించాలి?

**డా. రోబ్బి గల్లాటే:** ఊ, దీన్ని వ్యక్తిగతంగా చెబుతున్నాను. దేవుడు సమస్తాన్ని నడిపిస్తున్నట్లైతే - యేసు దీనిని మనకు ప్రత్యక్ష్యంగా చూపించాడు - యేసు సమస్తానికి బలమైనట్లైతే, విశ్వాసులముగా మనము సందేహించనక్కరలేదు. యేసులో విశ్రమించగలం. దేవుని నమ్మితే పరిస్థితి ఒక రోజున తప్పక మెరుగుపడుతుంది. జీవితంలో ఎన్ని సమస్యలున్నా దేవుడు ఒక రోజున అన్ని సమస్యల్ని తీర్చి వేస్తాడు. ఈ అంశాన్ని ఎందుకు అర్థం చేసుకోవాలో తెలుపుతున్నాను. విశ్వాసులముగా, దేవుని అధికారాన్ని గురించి మనం సరిగా అర్థంచేసుకోకుంటే, మనకు ఈ లోకంలో మిగిలిన దినాలను గడుపుతున్నప్పుడు ఎంతో నిరాశలో నిస్పృహలో బ్రతక వలసి వస్తుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఉఉ రబ్బీ, లోకంలో అనేక ప్రాంతాలలో, దక్షిణ అమెరికా, మక్సికో వంటి ప్రాంతాలలో ఆత్మ ప్రకారం జీవిస్తున్న వారిని గురించి తలుస్తున్నాను. యేసు క్రీస్తు అన్ని ఆత్మలను దేవదూతలను నడిపిస్తున్నాడు, ఔనా? ఆయన దూకమంటే దూతలు దూకుతాయి. ఆయనే వారికి ప్రభువు, దేవుడు.

సరే, పాపాల్ని గురించి పశ్చత్తాపపడుతున్న వారు కొందరు భయంకర పాపాలు చేశారు - లేక వ్యాదులలో పడి ఉన్నవారు. లేక మధ్యాహ్న భోజనం దొరుకుతుందో లేదో కూడా తెలియని దీన స్థితిలో ఉన్న ఆఫ్రికా ప్రజలు - ప్రభువు సహాయం కోసం ఆయన వైపుకు  తిరగండి దేవుడు మనల్ని ఆదరించగలడు. మన ప్రక్షకుల్లో

అనేకులు నేడు వివిధ రకాలైన సమస్యలలో ఉన్నారు. క్రీస్తు మిమ్మల్ని సమస్యలలోంచి వెలుపలికి తెస్తాడు. సరేనా?

మా ప్రేక్షకులలో ఒకరు కేన్సరు వ్యాధితో మరణించక ముందు, అతడు కొద్ది గంటలలో చనిపోతాడనగా, నేను అతడిని సందర్శించి అతనితో మాట్లాడాను. క్రీస్తును బలంగా విశ్వసించిన అతడు నాతో ఇలా చెప్పాడు, "చూడండీ నేను ఇప్పుడు దేవుని సన్నిధికి వెళ్తున్నాను. నా జీవితం ఇంతటితో ఆగిపోవడం లేదు. నా జీవితం ఇంకా కొనసాగబోతున్నది. అది ఎంతో సుందరమైన జీవితం, అద్భుతం, నేను కలలో కూడా ఊహించనటువంటి ఆనందం. అదినాకు లభిస్తుంది. దేవుడు ఆ వ్యాదిలోంచి తనను ముందుకు నడిపిస్తాడనే నమ్మకంతోనే అతడు బాధను భరించాడు. మీరు ఎలాంటి సమస్యలో ఉన్నను, క్రీస్తే ప్రభువు, ఈ మాట చెప్పి కొంచంసేపు విరామం తీసుకుందాం".

సరే, ప్రసంగాన్ని పునఃప్రారంబిద్దాం. యేసు ప్రభువు ఈ అధికారంతోటి మనలని బోధకు పంపిస్తున్నాడు. ఐతే ఆయన పంపిస్తుండగా, తండ్రి పంపించినప్పుడు కుమారుడైన ఆయన విధేయత చూపించినట్లుగా మనముకూడా విధేయులమై వెళ్లాలని తెలుపుతున్నాడు. తర్వాత యేసు అపోస్తులుల్ని పంపగా, వారు శిష్యులు ఎలా ఉండాలనేది మనకు మాదిరికరంగా తెలిపారు. తిరిగి వచ్చిన తర్వాత ఈ అంశాన్ని లోతుగా చర్చించబోతున్నాము. చూస్తూనే ఉండండి.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : స్వాగతం. తిరిగి వచ్చాం. యేసు క్రీస్తు క్రైస్తవులు అందరూ ఈ లోకంలో ఏమి చెయ్యాలని కోరతున్నాడు. అదేమిటో మీకు తెలుసా? దానిపేరు క్రీస్తు ఇచ్చిన మహా ఆజ్ఞ. దీన్ని గురించి నేడు మనం చర్చిస్తున్నాం. మనం సమస్తలోకంలోకి వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చెయ్యాలనే ఆజ్ఞ యొక్క నేపద్యం ఏమిటంటే, యేసు క్రీస్తు సర్వాధికారి, ఆయనదే అధికారము. ఈ కార్యక్రమం మొదటి భాగంలో ఈ అంశాన్ని గురించి మనం చర్చించాము. ఐతే, రబ్బీ పిచ్చుకలను గురించి అందరికీ తెలిసిన ఉదాహరణను ఈ సందర్భంలో యేసు చెబుతున్నాడు. తండ్రి సెలవులేక పిచ్చుకలలో ఒక్కటైననూ నేలకు పడదన్నాడు. ఐతే గ్రీకు బైబిలులో మరికొన్ని అంశాలు తెలుస్తున్నాయని మీరు చెప్పారు.

**డా. రోబ్బీ గల్లాటే:** జాస్, నేడు దేవుని అధికారాన్ని గురించి చర్చిస్తున్నాము. ఇక్కడొక అంశాన్ని వివరిస్తున్నాను. యేసు అన్నిటిని నియంత్రిస్తున్నాడు. ఆయన దీనిని మత్తయి పదవ అధ్యాయములో ఉదాహరణరీతిగా బోధించాడు. 29 వ వచనాన్ని గమనించండి. రెండు పిచ్చుకలు కాసుకు అమ్మబడును గదా? మీ తండ్రి సెలవు లేక వీటిలో ఒకటైనను (ఇదే ముఖ్యమైన అంశం) నేలకు కూలి పడదు. మీ తల

వెంట్రుకలన్నియు లెక్కింపబడి యున్నది. దేవుని అధికారమెంత విశాలమో యేసు చెప్పాడు. పిచ్చుక కూలడం గురించి ఆయనకు తెలియడం మాత్రమే కాదు, తండ్రి ఆజ్ఞ లేక ఏపనీ జరగదని చెప్పాడు. తెలుసుకోవడమే కాదు - ఆయన విశ్వాస జీవితంలో  క్రియ జరిగిస్తూ అతడిని నియంత్రిస్తూ ఉన్నాడు. దేవుని కుమారుణ్ణి ఈ లోకానికి పంపించాడు. మనకు తెలుసు. ఇందుకు యేసు క్రీస్తు చక్కని ఉదాహరణ. ఇప్పుడు యేసు, అపోస్తలులను లోకంలోకి పంపిస్తున్నాడని క్రొత్త నిబంధన ద్వారా గ్రహించాం. ఆ అంశంలోకి వెళ్ళక ముందు, కొంచం వెనక్కెళ్ళి, ఆత్మ ద్వారా తండ్రి నుండి కుమారుని వద్దకు ప్రవహిస్తున్న సంబంధాన్ని పరిశీలిద్దాం.

ఫిలిప్పీ 2:5 లో దీనిని చూడగలం. క్రీస్తు యేసుకు కలిగిన ఈ మనస్సును మీరును కలిగి యుండుడి. ఆయన దేవుని స్వరూపమును కలిగినవాడై, దేవునితో సమానముగా ఉండుట విడిచి పెట్టకూడని భాగ్యమని ఎంచుకొనలేదు కాని మనుషుల పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించుకుని తనను తానే రిక్తునిగా చేసుకొనెను. ఆయన ఆకారమందు మనుష్యునిగా కనపడి, సిలువ మరణము పొందునంతగా తన్ను తాను తగ్గించుకొనెను.

ముఖ్యాంశం ఇది: పరలోక మందున్న వారిలో గాని, భూమిమీద ఉన్న వారిలో గాని, ప్రతివాని మోకాలును యేసు క్రీస్తు నామమున వంగునట్లును, ప్రతి వాని నాలుకయు యేసు ప్రభువని ఒప్పుకోనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతినామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను. ఫిలిప్పీ పత్రిక 2:5-11. ఇక్కడ, వచనంలో ఒక ఆసక్తికరమైన అంశాన్ని గమనించండి - దేవుడు ఆత్మద్వారా కుమారుణ్ణి పంపిస్తున్నాడు. యేసు ఇక్కడ తండ్రి ఆజ్ఞకు లోబడినందువలన, క్రీస్తూ యిచ్చిన మహా ఆజ్ఞ నేపధ్యాన్ని గ్రహిస్తున్నాము. తండ్రి చిత్తాన్ని నెరవేర్చేందుకు మనల్ని యేసు పంపిస్తున్నాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఊ. ఈ విధంగా శిష్యునిగా ఉండట మంటే ఏమిటో యేసు మాదిరికరంగా చూపించి మనల్ని పంపిస్తున్నాడు.  మనకు ముందు కాలాలలో అపోస్తలులు లోకంలో జీవించారు. వారుకూడా మాదిరి కరంగానే జీవించారు.

ఇప్పుడు మీకొక ప్రశ్న రబ్బీ, కార్యక్రమాన్ని చూస్తున్న ప్రేక్షకులలో కొందరు నేను యేసు క్రీస్తు ఆజ్ఞను అనుసరించను, క్రీస్తు మహా ఆజ్ఞను పాటించను, అని చెబుతే మనమేమి చెయ్యాలి? పలువురు క్రైస్తవులు ఇలాగే తలుస్తున్నారని అనుకుంటున్నాను. దీనికి కొన్ని ఫలితాలున్నాయి. వాటిని వివరించండి.

**డా. రోబ్బి గల్లాటే:** ఊ జాన్, యేసు క్రీస్తు ఆజ్ఞను పాటించకపోతే మనం కొన్ని దుష్ఫలితాలను అనుభవించాలి. మొదటిది జీవానిచ్చే సువార్త సందేశాన్ని వాదులుకోవడం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : నిజమే.

డా. రోబ్బి గల్లాటే: సర్వలోకానికి సువార్తను ప్రకటించాలను మహా ఆజ్ఞను యేసు మనకిచ్చాడు. దానితో పాటుగా, సువార్తలోని నిత్య జీవాన్ని కూడా మీరు పోగొట్టుకుంటున్నారు. ఈనాటి సంఘాలలో సభ్యులు, ప్రపంచంలో యేసు క్రీస్తు విశ్వాసులు, మీరు దేవుని ఆజ్ఞల్ని పాటించకుండా జీవిస్తునట్లైతే దేవుడిచ్చిన అద్భుత వాగ్దానాలు కూడా మీద్వారా నెరవేరవు. ఐతే దీనికంటే కూడా ముఖ్యమైన అంశం మరొకటున్నది. దీన్ని గురించి ఎక్కువగా మాట్లాడము కానీ, దీనితో ఆశీర్వాదము లబించదు. తన సిలువను ఎత్తుకొని నన్ను వెంబడింపని వాడు నాకు పాత్రుడు కాడు - మత్తయి పదవ అధ్యాయములో యేసు క్రీస్తు ఈ అంశాన్ని గురించి మనకు వివరంగా బాధించాడు. 37వ వచనం చాలా ఆసక్తికరమైనది. యేసు క్రీస్తు చెప్పిన మాటల్ని వినండి, "తండ్రి నైనను, తల్లినైనను నాకంటే ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు". ఇది ముఖ్యమైన అంశం వినండి. కుమారుణ్ణి కుమార్తెను నాకంటే అధికముగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు. ప్రాణాన్ని దక్కించుకుంటే పోగొట్టు కుంటాడు, పోగొట్టుకుంటే (ఇది ఆసక్తికరం, యేసు నిత్యజీవాన్ని గురించి కాక, ఇప్పటి జీవాన్ని గురించి చెబుతున్నాడు. ప్రాణాన్ని పోగొట్టుకొనువాడు) దానిని దక్కించుకొనును.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : 'ప్రాణము' అనే మాటకు 'PSUCHE' అని ఆరంభ బైబిలులో ఉన్నది. సంవృద్ధికరమైన జీవం కావాలంటే, దేవుని చిత్తంలో జీవించాలని ఆశిస్తే క్రీస్తు ఆజ్ఞకు లోబడటం తప్పనిసరి. మీకు తెలియక పోవచ్చు గాని, మీ జీవితం ద్వారా దేవుడు చేయదలిచిన పనులకు ఇది తప్పకుండా మీ జీవితంలో గొప్ప ద్వారాన్ని తెరుస్తుంది. ఈ విషయాన్ని గురించి పండితులు వివరించిన గణాంకాలను మేము రాబోయే మా కార్యక్రమాలలో మీకు తెలియ జేయాలని ఆశిస్తున్నాము. సంఘంలో 75 శాతం ప్రజలు, క్రైస్తవ సంఘాల ప్రజలు, క్రైస్తవులుగా మారి మన చర్చీలకు క్రమంగా హాజరవుతున్న ప్రజలు, తమకు పరిపూర్ణత లేదని తలుస్తున్నారు. తమ క్రైస్తవ జీవితములో వెనక్కి జారిపోతున్నామని వేదన పడుతున్నారు. దీనికి ఒక కారణము ఉన్నది, క్రీస్తు మనకు ఇచ్చిన మహా ఆజ్ఞను పాటించకపోవడమే కీలకమని నేను తలుస్తున్నాను. కనుక దీనిలో దుష్ఫలితాలు ఉన్నాయి. ఐతే అవి చిరకాలం నిలువవు. మీరు పరలోకానికి వెళ్ళరని మేము చెప్పడం లేదు. తప్పక పరలోకం వెళతారు, ఐతే దేవుని కృపవల్లనే పరలోకం వెళ్తారు. ఐతే నీవు నమ్మకమైన దాసునిగా ఎంచబడవు. ఎందుకంటే నీవు యేసును ఈ విషయంలో నిరాకరించావు. నీకు ఆశీర్వాదాలు దక్కవు. ఐతే మరిన్ని ఇతర అంశాలున్నాయి. రబ్బీ, వాటిని చెప్పండి.

డా. రోబ్బి గల్లాటే: చూడండి ఈ నేపద్యంలో యేసు ఇక్కడ మరో ముఖ్యమైన సందేశాన్ని కూడా మనకు ఇక్కడ తెలియ జేస్తున్నాడు. ఆయనకు అధికారం మాత్రమే కాదు. అధికారిక సందేశంకూడా ఉన్నది. యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నాను నాద్వారా తప్ప ఎవ్వడునూ తండ్రి యొద్దకు రాలేడు" అన్నాడు. నేను పలుమార్లు విమానాలలో ప్రయాణం చేస్తూ నా ప్రక్క వారితో సువార్తను పంచుకున్నప్పుడు,

నేను చెప్పిన మాటల్ని విని వారు "రబ్బీ మీరు సంకుచిత స్వభావంతో మాట్లాడుతున్నారు. యేసు క్రీస్తు ఒక్కడే మార్గమని చెప్పడం చాలా సంకుచిత స్వభావమని వారు చెబుతున్నారు". నేను యేసు మాటలనే వల్లించి వారికి జవాబు చబుతాను. నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునై యున్నది. జీవమునకు పోవు దారి ఇరుకును సంకుచితమునై యున్నది. కనుక యేసు క్రీస్తు ఆలోచనా విధానం కూడా సంకుచితం గానే ఉంది.

కనుక, యేసు సందేశం అధికార యుతమైనదైతే, భుద్ధుడికి అధికారయుతమైన సందేశం లేదని మనం గుర్తించాలి. కృష్ణుడికి అధికారయుతమైన సందేశం లేదనే సంగతిని మనం గుర్తించాలి. ఇస్లాం మతంలో మహమ్మదు ప్రవక్తకు అధికార యుతమైన సందేశం లేదని మనం గుర్తించాలి. మోర్మాను శాక వారలకు అధికారయుత సందేశం లేదు. యెహోవా విత్నేసు వారికి అధికారయుత సందేశం లేదు. విశ్వాసులమైన మనకు మాత్రమే అధికారయుత సందేశమున్నది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : రబ్బీ, శిష్యులుగా మారిన వారికి జరిగే సంగతులకు గొప్ప ఉదాహరణగా అపోస్తులులను మనం చూపించవచ్చు. వారు అనేక శ్రమలననుభవించారు.

**డా. రోబ్బి గల్లాటే:** ఔను. క్రీస్తు అధికారాన్ని తీసుకున్న వారికి ఉదాహరణగా మనం అపోస్తులుల జీవితాలను తీసుకోవచ్చు. యోహానును మినహాయించి మిగతా అపోస్తులులందరు హతసాక్షులుగానే మరణించారు. ఆయా అపోస్తులులు ఎలా మరణించారో మీకు వివరించదలచాను.

మొదటిగా, జబదయి కుమారుడు యాకోబును చూడండి. అతడు యోహానుకు పెద్దన్నయ్య అతన్ని (హేరోదు) అగ్రిప్ప రాజు తల నరికించాడు. యేసు క్రీస్తుకు సహోదరుడైన యాకోబు, యాకోబు పత్రికను వ్రాసిన ఈ యాకోబును చాలా ఎత్తయిన గోపురం పైనుండి క్రిందికి పడద్రోయించినా అతడు చావనందున అతని తలను దుడ్డు కర్రతో చితగ్గోట్టించాడు.

పేతురు సహోదరుడు అంద్రేయ, యేసు వాలే సిలువ వేయబడే అర్హతనాకు లేదన్నందున, అతన్ని X ఆకారపు సిలువకు బిగించి చంపారని పారంపర్యం చెబుతున్నది. తోమాను అన్యులు చిత్రహింసలతో చంపారు. వీరు బల్లెంతో అతని ప్రక్కలో పొడిచి అగ్నిగుండములో విసిరి వేసారు- వారు అతణ్ణి నేలపై పడదోసి తలను నరికారు. క్రొత్త నిబంధన రచయిత మార్కును గుర్రాలకు తాళ్ళతో కట్టి లాగగా అతడి శరీరం ముక్కలు ముక్కలయింది - పెతురును తల క్రిందులుగా సిలువ వేసి చంపారు. క్రీస్తు వాలే తనను నిలువుగా సిలువ వెయ్య వద్దన్నాడు. యేసుకు ఈ జీవితంలోనే కాదు, మరో జీవితంలోను అధికారమున్నదని ఈ భక్తులు అందరూ నమ్మారు. వారు పౌలువాలే "నామట్టుకైతే బ్రదుకుట క్రీస్తే చావైతే లాభము" అన్నారు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఔను, పలువురు భక్తులను దేవుడు అనేక అపాయాలలోంచి అద్భుతంగా కాపాడాడు. అపోస్తలుడు పౌలు చనిపోయి పరలోకం వెళ్ళేంత వరకు ఏమయ్యిందో గుర్తుచేసుకోండి, దేవుడు అతన్ని గొప్పగా కాపాడాడు. మనల్ని కూడా కాపాడతాడు. దేవుని సందేశంలో ఇదొక ముఖ్యమైన భాగం. ఐతే దేవుని యొక్క అధికారం విషయంలో మన ప్రేక్షకులకు మీరు ఎలాంటి సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నారు?

**డా. రోబ్బి గల్లాటే:** చూడండి, మీ జీవితంలో ఏదైనా కీడు జరిగినప్పుడు మీరు ఏంచేస్తారనేది ఇక్కడ మన ప్రశ్న. దేవుని అధికారం విషయంలో మీరు ఆరోగ్యకరమైన, మీరు చక్కని అభిప్రాయంతో ఉండాలి. దేవుడు సమస్తాన్ని నియంత్రించ గలడని తెలుసుకోవాలి. డాక్టరు వద్ద పరీక్ష చేయించుకోడానికి వెళ్తే, అనుకోని వ్యాధి నీలో ఉన్నదంటారు. నీ కుమారునికో, కుమార్తెకో ప్రమాదం జరిగిందనే వార్త తెలుస్తుంది. దేవుని సార్వభౌమత్వాన్ని నీవు నమ్మకపోతే ఇప్పుడు ఏంచెయ్యగలవు. చూడండి జాన్, చాలా ఏళ్ళుగా, నేనూ, నా భార్యా, దేవుని అనుసరిస్తూ పరిచర్య చేస్తున్నాము. హరికేను కత్రీనా అనే తుఫాను మా ఊరిపైన విరుచుకుపడింది. మా యింటిలో ఎనిమిది అడుగుల లోతుకు నీళ్ళు. మొత్తం పోయింది, సహజంగానే, దేవా నాకెందుకిలా జరిగింది? నేను సేవలో ఉన్నాను కదా? అనే స్పందన. ఐతే దేవుడు మీమాంసను తొలగించాడు. దేవుడు విపత్తులు జరుగకుండా ఆపడం కాదు - జీవితంలో జరిగే విపత్తులలో మనతో కలిసి నడుస్తానని వాగ్దానం చేశాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచి మాట. ప్రజలారా! వచ్చేవారం, సంఘు ఆరాధనలకు హాజరౌతున్న ప్రజలలో 24 శాతం ప్రజలు, తమ ప్రవర్తన వెనక్కు దిగజారి పోతున్నదని తెలియజేసిన సంగతి మీకు తెలుసా? 41 శాతం ప్రజలు తమలో ఎలాంటి అభివృద్ధిలేదన్నారు. అనగా ఇప్పుడు సంఘంలో ఉన్న వారిలో దాదాపు 75 శాతం ప్రజలు, అనగా ప్రతి నలుగురిలో ముగ్గురు సభ్యులు, వెనుకకు జారిపోతున్నారన్నమాట, వారి జీవితంలో ఎదుగుదల లేదు. ఎందుకు? దీన్ని గురించి వచ్చేవారం వివరంగా చర్చిద్దాం. దీనికి జవాబు మనకు క్రీస్తు ఇచ్చిన మహా ఆజ్ఞలో లభిస్తుంది. ఇది చక్కని అంశం. ప్రజలారా! దీనిని తప్పక చూడండి. మాతో తప్పక కలుసుకోండి.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకోండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**